ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

Regd. No. 4502

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

110835

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానికంగా	పోస్టుద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు.28–00	28–00	85–20
అర్ధ సంవత్సరానికిరు.	12–00	15–00	18–60
మూడు నెలలకు రు.	6–25	8–00	9–80

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు కాలం అం॥	రు 4–00
కంటాక్టు 100 అం॥ 12 నెలలకు	,, 8–00
కంపెనీల డైరక్టర్ల నోటీసులు	,, 6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,, 4–00

సంపుటి 4 : సంచిక 118 * సికిందరాబాద్ 31-1-1964 శుక్రవారం * 6 పేజీలు : 7 నయాపైసలు

దక్షిణవియత్నామ్‌లో సైనిక తిరుగుబాటు

విప్లవ పాలకమండలి అధ్యక్షుడుగా జనరల్ ఖాన్ అధికార స్వీకారం

సైగాన్ జనవరి 30 (రాయిటర్)

రక్తపాత రహితమైన తిరుగుబాటుజరిపిన అనంతరం దక్షిణ వియత్నామ్ ప్రభుత్వాధికారాలను జనరల్ ఎన్. గుయెన్ ఖాన్ నేడు స్వీకరించారు.

తటస్థ బౌద్ధవర్గీకుల్ని వమ్ముచేయడానికే ఈ తిరుగుబాటు జరిపినట్టు ఆయన తెలిపారు

దేశ ప్రభుత్వాధికారాలను హస్తగతం చేసుకొని తటస్థవాద వర్గానికి అధికారాలు అప్పగించేనిమిత్తం కుట్ర జరిగినదని ఆయన అన్నారు. ఈకుట్ర జరిగినదనడానికి అమెరికా రాయబారి హెన్రీకాబట్ లాడ్జ్ ఆయన దృష్టాంతరాలు చూపినట్టు కూడా తెలుస్తున్నది

ఈ కుట్రకు ఫ్రాన్స్‌మద్దతు ఎన్నిదని ఆయన వ్యక్తం చేసారు. గత నవంబరు తిరుగుబాటు అనంతరం అధికారం స్వీకరించిన సైనిక పాలక మండలిలోని ప్రముఖ వ్యక్తులకు ఈ కుట్రతో సంబంధం ఉన్నదని ఆయన ఆరోపించారు.

జనరల్ ఖాన్ వేలాది రేడియోలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

"మేము స్వప్రయోజనాలను పాడించుకోవడానికై తటస్థ వైఖరిని అవలంబించాలనే బలవత్తర వాదులతో చేతిమి నెరపి తద్వారా కమ్యూనిస్టుల క్రీడ మనం కానివలుగా ఉండేట్లు చేయడానికి కూడా కొక్కుమంది వెనుదీయలేదు".

సూర్యోదయానికి పూర్వము అధికారాన్ని సైనికులు హస్తగతం చేసుకొన్నప్పటికి సైగాన్‌లో అనేక సమీపరిసరాలలో జరిగినట్లుగా పోలీసు అనలు సమీపరిసరాలలో జరిగినదో కూడా మధ్యాహ్నం పొద్దుపోయేవరకు ప్రజలు తెలుసుకోగలిగారు లేకపోయారు

పాత పాలకమండలి అధ్యక్షుడు మేజర్ జనరల్ దువాంగ్ వాన్ మిన్‌తో పెక్కుగురు టలు జరిపిన చర్చలు విఫలమైన అనంతరం ప్రభుత్వాధికారాలను జనరల్ ఖాన్ స్వీకరించారు

ఖాన్ పెట్టిన షరతులకు కట్టుబడి ఉంటూ జామమాత్రపు నాయకుడిగా పరిపాలనను నిర్వహించడానికి జనరల్ నిరాకరించినట్టు తెలుస్తున్నది పాత పాలక మండలిలోని ప్రముఖ వ్యక్తులు అనేకులు దేశం విడిచి పారిపోవడానికి తొలగింపబడిన కూడా ఖాన్ షరతులలో ఒకటి

అమీదశే సంపూర్ణాధికారాలను స్వీకరించాలని అమ్మతితోనే జనరల్ ఖాన్ నిర్ణయించుకొన్నట్టు తెలుస్తున్నది

బాహాంగ్‌కు నిర్బంధ నాయకుల తరలింపు

వలుగురు జనరల్స్ నిర్బంధించి పోటీ పాయత్రం సైగాన్‌కు ఉత్తరాన 880 మైళ్ళ దూరంలోగల పవాంగ్ నగరానికి తీసుకువెళ్ళినట్టు తెలుస్తున్నది.

వలుగురు కేర్లు;

మేజర్ జనరల్ లెదాన్ కిన్, మేజర్ జనరల్ న్యూన్ వాన్ దన్, మేజర్ జనరల్ నాన్ ఫాట్ దిన్, మేజర్ జనరల్ మాయ్‌హుఎకు వాన్.

ప్రధాని తొలగింపు

జాతీయ ప్రధాని ఎన్ గుయెన్ ఎన్ గొక్ థోమవడలను తొలగించినట్టు వార్తలు వచ్చినప్పటికీ అరెస్టు చేసినట్టు మాత్రం కనిపించలేదు

కొత్త పాలనలో పేరాలు శీఘ్రమే పేరంపై జనరల్ దిన్‌ను అరెస్టు చేయాలని ఖాన్ పంపించినట్టు అభిజ్ఞ వర్గాల వారు అన్నారు

నూతన ప్రభుత్వాన్ని గుర్తించే విషయంలో ఎటి చర్యగైకొనకుండా పనుతానికి నిశ్చయించినట్టు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి వాషింగ్టన్‌లో ప్రకటించారు

కొత్తగా ఈ మళ్ళీ తిరుగుబాటు నిర్వహించడం ద్వారా "ఘోరవిపత్తును తప్పించుకోవడానికి అమెరికా యత్నిస్తున్నదనిఇజ్వేస్తియా వ్యాఖ్యానించింది

ఇరువర్గాల మధ్య కొట్లాటలో ముగ్గురి మరణం

మెదక్ జిల్లా జీరపల్లి గ్రామంలో సంఘటన

హైదరాబాదు, జనవరి 30 (పిటిఐ)

మెదక్ జిలాలోని జీరపల్లి అనే గ్రామంలో గత మంగళవారం వాడు రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో ముగ్గురు వ్యక్తులు మరణించగా ముగ్గురు వ్యక్తులకు గాయాలు తగిలాయి.

భూమి వివాదమైన ఈ గొడవ కారణంగా ప్రారంభమైన ఈ కొట్లాటలో ఇరువర్గాల వారు లాఠీలు ఉపయోగించారు అతిరువాత మరణించినవారి శవాలను గడ్డివాములో వేసి తగలబెట్టారు

రాజీనామాకు చాకో సంసిద్ధత

త్రివేంద్రం జనవరి 30

పార్టీ కోరిన పక్షంలో మంత్రి పదవికి రాజీనామా ఇవ్వడానికి సిద్ధమేనని కేరళ హోం మంత్రి పిటి చాకో నేడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో చెప్పారు.

గఫార్ ఖాన్ విడుదల

రావల్పిండి జనవరి 30 (పిటిఐ)

హరిపూర్ సెంట్రల్ జైలునుండి ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను ఈరోజు ఉదయం విడుదలచేసినట్టు పెషావర్‌లో నేడు అధికారికంగా ప్రకటించారు.

ఆయన చార్సద్దా తహసీల్‌లోని మహమ్మద్ నారి అనే గ్రామానికి చేరుకున్నట్టు అక్కడ నుంచి తెలుస్తున్నది.

ఇదివరకటి వార్తల ప్రకారం గఫార్ ఖాన్‌ను లాహోర్ సెంట్రల్ జైలు నుండి చిత్తగ విమానం మోటార్ గోమాకి మార్చినట్టు మాత్రమే తెలిసినది ఆయనను ఇదివరకటి వాయవ్య సరిహద్దు ప్రాంతమైన హజారాజిల్లాలోని హరిపర్ పట్టణానికి ఎప్పుడు తరలించారో తెలియదు.

ఆయన నిర్బంధంలోఉండి రెండేళ్ళకు పైగా అయింది

ఫిబ్రవరి 21న లెజిస్లేచర్ సమావేశం

హైదరాబాద్ జనవరి 30

రాష్ట్రశాసనసభ సమావేశం ఫిబ్రవరి 21వ తేదీ ఉదయం 11 గంటలకు తిరిగి ప్రారంభమౌతుందని నేడు అధికారప్రకటన వెలువడింది

ఒకే రాకెట్‌తో రెండు పరిశోధనా ఉపగ్రహాలు

కక్ష్యలోకి ప్రయోగం

రష్యా విజయవంతంగా సాధించినట్టు టాస్ వార్తా సంస్థ ప్రకటన

మాస్కో జనవరి 30 (రాయిటర్)

రష్యా నేడు ఒకే రాకెట్ ద్వారా రెండు వైజ్ఞానిక పరిశోధనా కేంద్రాలను రెండు వేర్వేరు కక్ష్యలలో ప్రవేశ పెట్టినట్టు సోవియట్ వార్తా సంస్థ టాస్ నేటి రాత్రి ప్రకటించినది.

టాస్ ప్రకటనలో ఇలా ఉన్నది: సోవియట్ యూనియన్‌లో నేడు ఒక కొత్త అంతరిక్షవిధానం — ఎలక్ట్రాన్-1 ఎలక్ట్రాన్-2 అనే రెండు వైజ్ఞానిక కేంద్రాలను శక్తివంతమైన ఒకే వాహక రాకెట్ ద్వారా రెండుభిన్న మైనకక్ష్యలను ఉపగ్రహాలుగా కక్ష్యలో తిరిగేటట్టు ప్రయోగించినది.

ఎన్నికల కమిషనర్ సుందరం పదవీ కాలం పొడిగింపు

న్యూఢిల్లి జనవరి 30 (పిటిఐ)

ఎన్నికల చీఫ్ కమిషనర్ శ్రీ కె.వి. సుందరం పదవీ కాలాన్ని 1967లో జరిగే జనరల్ ఎన్నికలు పూర్తయేవరకు పొడిగిస్తున్నారు.

జయప్రకాశ్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారా?

న్యూఢిల్లి, జనవరి 30

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కాంగ్రెస్ పార్టీలో చేరిచేత జనవరి ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది

సోమవారం నాడు భద్రతా మండలిలో కాశ్మీర్ చర్చ ప్రారంభం

జనవరి 30 (రాయిటర్)

కాశ్మీర్ సమస్యపై చర్చించడానికి వచ్చే సోమవారంనాడు జరుగనున్న భద్రతామండలి సమావేశం ఎజండాలో మొట్టమొదటి చర్చనీయాంశం భారత పాకిస్తాన్ సమస్యపై పాకిస్తాన్ భద్రతామండలికి గత జనవరి 16 నాడు వ్రాసిన లేఖ ఈ లేఖతోపాటు సమితిలో భారతదేశపు శాశ్వత ప్రతినిధి భద్రతామండలి అధ్యక్షునికి జనవరి 24న వ్రాసిన లేఖకూడా పాకిస్తాన్ తక్షణం చర్చించడం అవసరమని నివేదించింది.

లండన్;- న్యూయార్క్ వెళ్ళడానికి ఇక్కడికి చేరుకున్న శ్రీ యం.సి. ఛాగ్లా బ్రిటన్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్‌ను కలుసుకున్నారు

మాస్కో;- ఇండియా కాశ్మీర్ విభజనాన్ని సోవియట్ యూనియన్ సంపూర్ణంగా సమర్థించగలదని, సోవియట్ ప్రతిపత్తం తెలియజేసినది.

విమానం కూల్చివేత సంఘటన ప్రభావం జెనీవా సభపై ఉండదు

సోవియెట్ ప్రతినిధి ప్రకటన

జెనీవా జనవరి 30 (రాయిటర్)

మధ్య జర్మనీ భూభాగంపై అమెరికన్ జెట్ శిక్షణ విమానాన్ని కూల్చివేయడం లోపభూయమైన సంఘటన అని 17 రాజ్యాల నిరాయుధీకరణ మహాసభలో సోవియెట్ ప్రతినిధి సెమ్యోన్ సరాస్కిన్ అన్నారు.

తాని చాని వల నిరాయుధీకరణ మహాసభ కార్యక్రమంపై వాని సోవియెట్ అమెరికా సంబంధాలపై వాని ఎటువంటి దానికి ప్రభావం ఉండదు.

తేలికరకపు అణుబాంబులు

వాషింగ్టన్, జనవరి 30 (రాయిటర్)

అమెరికా 1962లో పసిఫిక్‌లో జరిపిన అణ్వస్త్రాల ప్రయోగాల ఫలితంగా తేలికరకపు శుభ్రమైన అణుబాంబులు అవతరించినట్టు అణుశక్తి సంస్థ నేడు ప్రకటించినది

ఆప్రయోగసమాచారాన్ని ఆధారంగా చేసుకొనినిర్మించిన కొత్త అస్త్రాలు అనేక కలిగినప్పటికి పూర్వపు బాంబుకన్న తేలికైనవి పిటివల్ల ప్రపంచమయ్యే "రాడ్రిక్ ధూళి" కూడా స్వల్పం.

చంద్రమండలానికై అమెరికా అంతరిక్ష నౌక ప్రయోగం

కేప్ కెన్నెడి, జనవరి 30 (రాయిటర్)

66 గంటలలో చంద్రమండలాన్ని చేరే రేంజర్ అంతరిక్ష నౌకను అమెరికా నేడు ప్రయోగించినది.

రేంజర్-6 అనే 804 పౌండుల బరువుకల ఈ స్వయం చోదిత ఉపగ్రహం చంద్రమండలానికి పరితలం ఫొటోలు పంపుతుంది

సుప్రీం కోర్టుకు కొత్త జడ్జి

న్యూఢిల్లి, జనవరి 30

సుప్రీం కోర్టు జడ్జిగా శ్రీ పర్వతిత్ పిరికి నియమితులైనట్టు నేడు ప్రకటించారు

శ్రీ పిరికి ఇప్పుడు పంజాబ్‌లో అడ్వొకేట్ జనరల్‌గా ఉన్నారు.

న్యూయార్క్‌కు భుటో రాక

న్యూయార్క్, జనవరి 31 (ఎపి)

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై చర్చలో పాక్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించేనిమిత్తం విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో లండన్ నుండి నేడిక్కడికి చేరుకొన్నారు

"కాశ్మీర్ లో పరిస్థితి విషమంగా నున్నందువలే తాను స్వయంగావచ్చినట్టు" భుట్టో విలేకరులతో అన్నారు

సోమవారంనాడు భద్రతామండలి సూచించినట్టు తాను వ్యవహరించగలనని "చర్చలకు సిద్ధపడి" కానిక్కడ ఎక్కువకాలం దేబీ నిర్ణయించుకోవలసివున్నదని ఆయన అన్నారు

పాక్ విదేశాంగశాఖ డైరెక్టర్ జనరల్ ఆగా షాహీ ఆయనతో వచ్చారు.

తూర్పు ఆఫ్రికాలో పరిణామాలపై ఆఫ్రికన్ రాజ్యాల సమావేశం

ప్రెసిడెంట్ నైరేరీ సూచనకు 7 దేశాల అంగీకారం

దార్ ఎస్ సలామ్ జనవరి 30 రాయిటర్

తూర్పు ఆఫ్రికాలో ఇటీవల తిరుగుబాటులు జరిగడానికి ప్రోత్సహించిన కారణాలపై చర్చ జరిపే నిమిత్తం ఆఫ్రికన్ రాజ్యాల సమైక్యతా సంస్థ సభ్యదేశాల సమావేశం ఏర్పాటుచేయాలని టాంగనికా ప్రెసిడెంట్ జూలియస్ నైరేరీ చేసిన సూచనకు 7 దేశాలు తమ అంగీకారం తెలుపుచ్చినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు

ప్రెసిడెంట్ నైరేరీ సూచనకు నైజీరియా, ఘానా, అల్జీరియా, మొరక్కో, టునీషియా ఉగాండా, కెన్యా అంగీకారం తెలిపినట్టు టాంగనికా సమాచారశాఖ ప్రకటించింది.

ఆఫ్రికన్ రాజ్యాల సమైక్యతా సంస్థ సభ్యదేశాల సమావేశం జరగాలని ప్రెసిడెంట్ నైరేరీ రెండు రోజుల క్రిత సూచించారు ఈసమావేశం ఈవారాంతంలోగా జరగాలని కోరుతూ దారెస్సలామ్‌ను సభాస్థలిగా మారిచారు

ఆఫ్రికన్ రాజ్యాల సమైక్యతా సంస్థలో కెన్యాకు సభ్యత్వ ఇచ్చినట్టు కెన్యాలో ప్రకటించారు

ఇటీవలి పరిణామాలవల్ల ఆందోళన

ప్రధాని ఆరోగ్యం మరింత మెరుగు

న్యూఢిల్లి, జనవరి 30

ప్రధాని నెహ్రూ ఆరోగ్యక్రమంగా మెరుగుపడుతున్నదని నేడు జారీచేసిన వైద్య ప్రకటన తెలుపుతున్నది

అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థలో ఇటీవల చేసిన పరీక్షలు ఎక్స్‌రే పరీక్ష అయిన తరువాత ఆయన శారీరకస్థితిలో మెరుగైనట్టు వెల్లడైనది.

శ్రీ శాస్త్రి శ్రీనగర్ చేరిక

వారాంతం ఢిల్లీలో రాష్ట్రపతి ప్రధానితో చర్చలు

న్యూఢిల్లి, జనవరి 30 (పిటిఐ)

పోర్టుఫోలియోలేని కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు శ్రీనగర్‌లో వచ్చారు

ఆయన శ్రీనగర్‌లో పరిస్థితిని పరిశీలిస్తారు ప్రధాన పరిపాలనా సంబంధమైన విషయాలపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతారు

బయలుదేరి వెళ్ళేముందు శ్రీ శాస్త్రి రాష్ట్రపతితోను ప్రధానితోను చర్చలు జరిపారు

శ్రీ శాస్త్రి అనారోగ్యం మరికొన్నాళ్ళ కాలం శ్రీనగర్‌లో ఉంటారు

ఆయన వెంట విదేశాంగ కార్యదర్శి శ్రీ వెంకట గుణశేషియా కూడా వెళ్ళారు

న్యూఢిల్లి: కాశ్మీర్ పరిణామాలపై శ్రీ స్వరణ్ సింగ్ కొంత ఉదయం ఇక్కడికి వచ్చిన వెంటనే శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొన్నారు

తరువాత ఆయన ప్రధాని నెహ్రూను కలుసుకొని 30 నిమిషాలపాటు ఆయనతో గడిపారు

పాయింట్ కరణ్ సింగ్ హోమ్ మంత్రి నందాతో కాశ్మీర్ పరిస్థితిపై చర్చలు జరిపారు

రాజఘాట్ వెళ్ళి ఆయన గాంధీజీ శ్రద్ధాంజలి సమర్పించారు.

సంజీవరెడ్డి లేఖ అందినట్టు కామరాజ్ వెల్లడి

న్యూఢిల్లి, జనవరి 30 (పిటిఐ)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి బ్రమరజాణా జాతీయ కరణ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి తనకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుతూ వ్రాసిన ఉత్తరం నేటి మధ్యాహ్నం అందినదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు చెప్పారు

ఫిబ్రవరి 10 వ తేదీనాడు వర్కింగ్ కమిటీ నియమించే మాతన పార్టి మెంటరీ బోర్డుకు ఆ లేఖను సమర్పించగలనని ఆయన అన్నారు

ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ కామరాజ్ నిన్న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి చెప్పినదాన్ని మించి ఆ లేఖలో కొత్త విషయమేమీ లేదని అన్నారు.

ప్రధానితో కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శుల చర్చ

న్యూఢిల్లి, జనవరి 30 (పిటిఐ)

పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులైన శ్రీ టి.ఎన్. పట్టాభి రామన్ శ్రీ విభూతి మిశ్రా నేడు ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు

వారు ప్రధానితో కొన్ని విషయాలపై ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు

పార్లమెంట్ సమావేశాలకు ముందు జరిగే పార్టీ సమావేశం ఫిబ్రవరి 9 నాడు ప్రధాని ఇక్కడ జరుగుతుంది

కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ ఫిబ్రవరి 12వ తేదీనాడు సమావేశమవుతుంది

నూతన రాష్ట్రపతి భవనానికి నేడు శంకుస్థాపన

హైదరాబాద్, జనవరి 30 (పిటిఐ)

గుంటూరు జనవరి అప్పుతో సూపరింటెండెంటు ఒకహౌస్ సర్జన్ అనేక సమావేశపరచాడన్న కారణంపై హౌస్ సర్జన్లు అందరూ నిన్న అప్పుతో వెళ్ళడం మానుకున్నారు. సూపరింటెండెంటు ప్రవర్తనపట్ల నిరసన తెలుపడానికి వారి చర్యకు పూనుకున్నారు.

జనవరి 28వ తేదీన ఒక రోగికి ఇంజక్షన్ ఇచ్చిన తరువాత మూర్ఛ కుండానే మరోరోగికి ఇంజక్షన్ ఇచ్చినందుకు సూపరింటెండెంటు ఒక హౌస్ సర్జన్‌ను రోగులఎదుటనే మందలించారు సూపరింటెండెంటు ప్రవర్తనపట్ల హౌస్ సర్జన్ల సంఘంవారు తమ ఆక్షేపణ తెలుపుతూ సూపరింటెండెంటును తమాపణ చెప్పుకొనవలసి దిగాలోచారు.

అందుకాయన నిరాకరించగా జనవరి 29 నాడు అప్పుతో వెళ్ళడం మానుకోవాలని సంఘం వారు నిర్ణయం గైకొన్నారు

అప్పుతోలో ప్రమాదకరమైన కేసులు చూడటానికి 8 మంది హౌస్ సర్జన్లకు మాత్రం అనుమతి నిచ్చారు.

శ్రీ శ్రీనగేశ్ తిరుపతి యాత్ర

హైదరాబాద్, జనవరి 30

గవర్నర్ శ్రీ ఎస్ ఎమ్ శ్రీనగేశ్ రేపు తిరుపతికి పయాణమై వెళారు ఫిబ్రవరి 3వ తేదీనాడు ఆయన రాజభవన్‌కు తిరిగి వస్తారు

మహాత్మునికి దేశవ్యాప్తంగా ప్రజల శ్రద్ధాంజలి

న్యూఢిల్లి, జనవరి 30 (యు ఎన్ ఐ)

మాతృదేశ స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలర్పించిన వీరులకు భారత ప్రజలు నేడు శ్రద్ధాంజలి ఘటించారు రాజఘాట్‌లోని గాంధీజీ సమాధిపై దేశప్రథమ పౌరుడు రాష్ట్రపతి ఎస్ రాధాకృష్ణన్ పుష్పగుచ్ఛాన్ని వుంచి జోహార్లు అర్పించారు త్రివిధ దళాల కమాండర్ ఇన్ చీఫ్ జనరల్ చౌధురి కూడా పుష్పగుచ్ఛాన్ని ఉంచి జోహార్లు అర్పించారు త్రివిధ దళాల కమాండర్ ఇన్ చీఫ్ జనరల్ చౌధురి కూడా పుష్పగుచ్ఛాన్ని ఉంచి జోహార్లు అర్పించారు

రాష్ట్రపతి రాజఘాట్‌కు రాగానే గాంధీజీ సమాధివద్దనున్న త్రివిధ దళాలకు 16 మంది సైనికులు తమ అయుధాలను తలక్రిందులుగా పట్టుకొని సైనిక వందనం సమర్పించారు

రాజఘాట్‌కు పాఠశాలలకు ప్రముఖులలో ఆంధ్రరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హోం మంత్రి శ్రీ నందా లాల్ రక్షణ మంత్రి శ్రీ సర్దార్ స్వరణ్ సింగ్ త్రివిధ సైనిక దళాధిపతులు శ్రీమతి ఇందిరాగాంధి, ఢిల్లీ మేయర్ కేలు

గాంధీజీ సమాధివద్ద నేడు ఉదయం జరిగిన ప్రార్థనలలో రాష్ట్రపతి డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్, శ్రీమతి ఇందిరాగాంధీ పాల్గొన్నారు. సమాధులన్నీ పుష్పమాలికలతో అలంకరించారు

సామూహిక సూతరట్టు ఆరోదిన నాడు వివిధ ప్రాంతాలలో 20 మిల్లీ పాటు మౌనాన్ని పాటించారు సరిగ్గా 11 గంటలు అయ్యేసరికి వాహనాలు చోటా ట్రాఫిక్ నిలిచిపోయింది. పిల్లలు మరియు పెద్దలు విద్యార్థులు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

నగరంలో శ్రద్ధాంజలి

హైదరాబాద్, జనవరి 30

స్వాతంత్ర్య పోరాటాలలో ప్రాణాలర్పించిన వీరుల సంస్మరణార్థం నగరాల పౌరులు నేడు పాటు 11 గంటల సమయంలో 2 నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు

ప్రభుత్వ కార్యాలయాలలోను పరిశ్రమలలోను రెండు నిముషాల పాటు మౌనం పాటించారు.



ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

పనామా

ఇవి చివరి పీల్చువరకూ మంచివి

ప్రత్యేకతతో చేయువారు,
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P) 634 Tl

Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం

31-1-64

శ్రీ శోభకృత్తు సంవత్సర మాఘ బహుళ తదియ రాత్రి 12-54 వరకు పుష్య తెల్ల వారుజామున 6 28 వరకు వర్జ్య వగలు 2 37 మొదలు 4 3 వరకు

వ్యాపారస్థులకు- వెడిగా రాలు మంది ప్రతినూలు మంది మావెదినుములు తేలి యియ్యగ, చక్కెర, ఇతర తెలుపు వస్తువులు పెరుగుదల

రైతులకు, అన్ని వ్యవసాయపు పనులకు అనుకూలము

మనిషిచిత్తములు- వ్యవహార వ్యాపారాలకు బ విషయాలకు మా మూలు వ్యాపార నడకకు మంచిది ప్రయాణాలకు, అధికారుల దర్శనమునకు, తొందరపాటు కార్యాలకు అనుకూలము కాదు పాయ క్రమం నిరీక్షణలకు అనుకూలము.

అదృష్ట సంఖ్యలు - 6-0-1

ఆంధ్రభూమి

శుక్రవారం. 31 జనవరి, 1964

ఫ్రెంచి ప్రెసిడెంట్ డిగాల్ రేపిన దుమారం

ఫ్రాన్సు ప్రెసిడెంటు డిగాల్

ఉన్నట్టుండి పశ్చిమ రాజ్యాలలోనూ ఆగ్నేయాసియాలోనూ పెద్ద దుమారం లేవదీశాడు. ఇన్ని సంవత్సరాలుగా లేనిది యిప్పుడు కమ్యూనిస్టు చైనాను ప్రెంచి ప్రభుత్వం అధికారికంగా గుర్తిస్తుందనీ. దౌత్య సంబంధాలు నెలకొల్పుతుందనీ ప్రకటించేసరికి అమెరికాలో హాహాకారాలు చెలరేగుతున్నాయి; పశ్చిమ రాజ్యాలు యిరకాటంలో పడ్డాయి; ఆగ్నేయాసియాలో కొన్ని దేశాలలో ఆందోళన ప్రారంభమైంది. ఆస్ట్రేలియా బాహాటంగా వ్యతిరేకిస్తున్నది.

డిగాల్ నిర్ణయంపై ఎటు వ్యాఖ్యానించడానికీ తోచని ఢిల్లీ ప్రభుత్వం పెదవి మెదపలేకపోతున్నది.

దక్షిణ వియత్నామ్‌లో ఏకంగా సైనిక తిరుగుబాటు వచ్చి నిన్న లిప్తపాటులో ప్రభుత్వం చేతులు మారింది. ప్రస్తుతం సైగాన్‌లో ఏం జరుగుతున్నదో అంతా అయోమయంగా ఉంది పరిటరీలో రెండు వర్గాలు పోటాడుకుని ఒక వర్గం ప్రభుత్వాన్ని కైవసం చేసుకుంది డిగాల్ నిర్ణయమే దీనికి కారణమంటున్నారు. అందులో ఒక వర్గం అమెరికా అనుగాయులనీ. మరొక వర్గం డిగాల్ సానుభూతిపరులనీ వార్తలు వస్తున్నవి గాని ప్రస్తుతం తిరుగుబాటు చేసిన వారు ఎవరి పక్షమో సరిగా తెలియడం లేదు. కడచిన నవంబరులోనే దక్షిణ వియత్నామ్‌లో సాయుధ విప్లవం జరిగి. జెమ్ ప్రభుత్వం కూలదోయబడింది. ఇప్పుడు విప్లవంపై విప్లవం. అంతా గజిబిజిగా ఉంది ఆగ్నేయాసియాలో తిరిగి అధికార పాక్షిబల్యం కోసం డిగాల్ ప్రయత్నించడం ఫ్రాన్సును రాకండా చేయాలని అమెరికా పట్టుదల,—వీటి మూలంగా దక్షిణ వియత్నామ్ సంక్షోభంలో పడింది

ప్రెసిడెంట్ డిగాల్ పశ్చిమ రాజ్య కూటంలో ప్రముఖ నాయకుడు. ఐనా పశ్చిమ రాజ్యాలకు కొరకరాని కొయ్యగా పరిణమించి అమెరికా ఆధిపత్యాన్ని బాహాటంగానే ఎదిరిస్తున్నాడు యూరప్‌లో అమెరికన్ ప్రాబల్యం పశ్చిమ రాజ్యాలు [illegible] ఆధారపడడం లేదు అందువల్ల అతడొక ప్రత్యేకమైన రాజకీయ విధానాన్ని అనుసరిస్తున్నాడు ఏనాటికైనా యూరప్‌నకు వాయకత్వం వహించవలసింది ఫ్రాన్స్ అని డిగాల్ ప్రగాఢ విశ్వాసం. అతనిది మూడవ కూటం కాదు గాని. తృతీయ పంథా అనిమాత్రం చెప్పవచ్చును.

ఆగ్నేయాసియాలో ఫ్రెంచి సామ్రాజ్యం అంతరించింది. దేశాలు స్వతంత్రమైనా, కొన్ని అమెరికా పాక్షిబల్యంలోకీ కొన్ని చైనా పాక్షిబల్యంలోకీ పోయాయి. రష్యా-చైనాల మధ్య తగాయిదాలు ఎక్కువైనాక డిగాల్‌కు ఆగ్నేయాసియాలో కొత్త అవకాశం కనబడింది. చైనాతో స్నేహం చేసుకుంటే రెండు లాభాలున్నాయని అతని అంచనా ఒకటి చైనాతో వ్యాపార సంబంధాలు పెటుకుని లాభాలార్జించవచ్చు. రష్యన్ ధన సహాయం సాంకేతిక సహాయం పోవడంతో చైనా పారిశ్రామికరంగం స్తంభించిపోయింది. అంచేత ఫ్రెంచి పెటుబడిదారులకూ సాంకేతిక నిపుణులకూ చైనాతో బోలెడంత అవకాశం రెండు: ఆ విధంగా చైనాకు తోడ్పడితే, ఆగ్నేయాసియాలో తిరిగి కాలు పెట్టడానికి చైనా సహకారం లభించవచ్చు. అలా ఒక పశ్చిమ రాజ్యాన్ని చీలదీసి, తమపక్క చేర్చుకోవడం చైనా నియంతలకు కూడా లాభకరమే.

ఇలా ఉభయతారకంగా ఉంటుందని యిద్దరు నియంతలూ ఎత్తువేసి. ఒకరికొకరు దగ్గరగా వస్తున్నారు. ఐతే చిన్న అవకాశి. ఫార్మోజా సంగతేమిటి? అది "నేమనలిస్టు" చైనా కదా! చియాంగ్ కై-షెక్‌ను విడనాడడం డిగాల్ అభిమతం కాదు. ఫార్మోజాలోఉన్నది ఫార్మోజా ప్రభుత్వమనీ. పెకింగ్‌లో ఉన్నది చైనా ప్రభుత్వమనీ రెండింటినీ గుర్తించి ఐక్య రాజ్యసమితిలో స్థానంఇవ్వడం ఏకపక్షమనీ డిగాల్ వాదన. ముందే ఆ ప్రసక్తి ఎత్తుకోకండా చైనా నియంతలు గడుసుగా ప్రవర్తించారు. ఫ్రాన్సు గుర్తింపు సాధించాక యిప్పుడు చల్లచల్లగా మడత పేచీలు వేస్తున్నారు. "రెండు చైనాల" ఉనికి గుర్తింపు అసందర్భమని వాళ్ళుగోడవ ప్రారంభించారు అంచేత ఫార్మోజాను ప్రెంచి ప్రభుత్వం గుర్తించకూడదని డిగాల్‌కు తెలియచేస్తున్నారు. పెద్ద మనిషి ఒడంబడిక ప్రకారం ఫ్రాన్సు అందుకు అంగీకరించిందని కూడా యిప్పుడంటున్నారు.

కథ అడ్డం తిరిగేటట్లుంది. ఇద్దరు అతిగడుసువాళ్లు ఒకరినొకరు బుట్టలో వేయాలని ప్రయత్నించి ఎవరూ నెగ్గలేక యిరుకులో పడుతున్నారు. కమ్యూనిస్టు వ్యతిరేక పశ్చిమ రాజ్య కూటంలో ఉంటూనే చైనాను గుర్తించి. వేర్పుగా చైనా నియంతలను ఉపయోగించుకుని, ఆర్థికాదిలాభాలు పొందాలని ఆగ్నేయాసియా వ్యవహారాలలో చోటు కల్పించుకోవాలనీ డిగాల్ ఎత్తుగడ. పశ్చిమ రాజ్య కూటంలో చీలిక తెచ్చి ఫ్రాన్సును దగ్గరకు చేర్చి తద్వారా "రెండు చైనాల" పాలసీని ఓడించి, డిప్లమాటిక్‌గా పశ్చిమ రాజ్యాలకూ, ముఖ్యంగా అమెరికాకూ, శృంగభంగం చేద్దామని మావో సే-టుంగ్ పన్నుగడ ఎవరి స్వార్థం వారిది. తీరా ముగ్గులోకి దిగాక యిప్పుడు ఉభయులకూ వాదనలు వస్తున్నాయి. ఫార్మోజా సంగతి తెల్చుకోకండా డిగాల్—మావో లిద్దరూ ఒడంబడికలు ఎలా చేసుకున్నారనేది పశ్చిమ రాజ్యాలకు అర్థం కావడం లేదు.

ఫార్మోజాతో డిప్లమాటిక్ సంబంధాలు తెగతెంపులు చేసుకునే ప్రసక్తి లేదని నిన్న మొన్న ప్రెంచి ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది. అలా గైతే పెకింగ్ నియంతలు ఊరుకుంటారా? ఊరుకుంటే "రెండు చైనాల" సిద్ధాంతాన్ని తామూ అంగీకరించినట్లే అవుతుంది.

మొత్తంమీద ప్రెసిడెంట్ డిగాల్ అంతర్జాతీయ రాజకీయ రంగంలో ఒక కందిరీగల తుటెను రేపాడు పర్యవసానం ఎలా ఉంటుందో వేచి చూడవలసి ఉంది అమెరికా పశ్చిమ రాజ్యాల సంగతటుంచి నిన్న మొన్నటి వరకూ ప్రెంచి వలస రాజ్యాలుగా మగ్గిపోయిన ఆగ్నేయాసియా దేశాలలో సంచలనం పుట్టింది. సైగాన్‌లో విప్లవ కారణాలేమిటో యీ క్షణాన స్పష్టం కావడం లేదు గాని, డిగాల్ నిర్ణయంతో కొంత పరోక్ష సంబంధం ఉంటేఉండవచ్చును. స్వార్థం ప్రాతిపదికగా రాజకీయాలు నడిస్తే పరిణామాలిలాగే ఉంటాయి.

వేములపాడులో పాఠశాల భవన నిర్మాణానికి ఏర్పాట్లు

(ఆంధ్రభూమి విలేకరి)

వేములపాడ, జనవరి 30

స్థానిక జిల్లా పరిషత్తు పాఠశాలకు స్వంత భవనాన్ని నిర్మించడానికి గతంలో యిక్కడ జరిగిన పౌర సమావేశ తీర్మానం మేరకు మరియొక స్థలం కేటాయించబడింది. భవన నిర్మాణానికి అవసరమయ్యే నిధిని సేకరించడానికి ఉద్దేశించి ఒక ఉపన్యాస ఘట్టాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ ఉపన్యాసంలో పాల్గొని ఇప్పుడే వాటాలు అడుగుతుంది" అని చెప్పారు

రేపరుణకు శాంతివ్వండి ప్రజాశాంతి కర్తలకు శాంతివ్వండి భూమిపై అధికారమున్న ఇక విధిచేతను విజయలేదని చేటి స్వతంత్రపార్టీ వాదం కమ్యూనిస్టు పార్టీ అలాకాదు పన్నులు అధికం చేయవలసినదే కాని తాము చెప్పినట్లు చెయ్యాలటుంది కాని ఇప్పుడొచ్చిన విషయం, అధికారం చైనా దురాక్రమణతో కమ్యూనిస్టుపార్టీ పరపతి దెబ్బతిన్నదని అధికారిగా పునరుద్ధరించుకోవాలి రెండవ సంగతేమిటంటే కమ్యూనిస్టు పార్టీలో రెండు ముఠాలమధ్య కుస్తీ జరుగుతుంది రష్యా-చైనా సంబంధాలు కమ్యూనిస్టులు పున్న అన్ని దేశాలకు ప్రాకుతుంది. కమ్యూనిజానికి విజయం కలిగితే మనకు తేలేదు ప్రజలేవరి, ప్రజలలో అసంతృప్తి పున్న తరుణం పరోక్ష పార్టీ దీనిని పుపయోగించుకుంటుంది ఒకపార్టీ చట్టం యిలాపోయిన తరవాత దానికి వ్యతిరేకమని అనుకుంటే ప్రయోజనంలేదు

చట్టం తప్పు అనుకున్న ప్రజలు ప్రత్యక్ష చర్యలకు దిగుతారు పాపుడు యీ విషయాలు బెదిరింపులతో పరిష్కారం కావు పరిణామం పెద్దదవుతాయి ప్రతిపక్ష పార్టీలు ప్రజా అసంతృప్తిని ప్రత్యక్ష చర్యగా మార్చి పాత బలాన్ని పెంచుకోచూడడం రాజకీయరంగంలో సామాన్యచర్య ప్రభుత్వపార్టీ అధికారం పుదలెమ్మని దక్కాయి పులకు దిగింది ప్రతిపక్ష కూటమిలోన్నది అయి కూర్చుంటుంది కాపున ప్రభుత్వ పక్షం నిజంగా అదిదేనివచ్చట్లాలు. శిష్టు పెద్దలు అనివార్యమని. లాభదాయకమైనవని నమ్మినట్టయితే ఆ విషయాలు ప్రజల ముందు ధైర్యంగా వివరించి చర్చించికూడా వాటి ప్రభుత్వ పక్షం ప్రతిపక్షం వాదములను తుంగ గా విన్న ప్రజలు యిలా ఇరుపక్షముల వాదనలను తమ జీవిత పర్యంతో పోల్చి చూచుకొని, సక్రమ మార్గంలో ఎవరు అప్పుడే ప్రజాస్వామ్యంలో సమస్యల పరిష్కారమునకు ఏ మార్గం అనుసరి చాలో ప్రజలకు తెలుస్తుంది ప్రజాస్వామ్య మార్గం అంటే అది అదివరలి కెదిగిపోలూ బూకారి పులకూ దిగితే కమ్యూనిస్టులు ఏరయితే కావాలనుకుంటున్నారో అది చేసి పెట్టడం తృప్తి పున్న తరుణం పరోక్ష పార్టీ దీనిని పుపయోగించుకుంటుంది ఒకపార్టీ చట్టం యిలాపోయిన తరవాత దానికి వ్యతిరేకమని అనుకుంటే ప్రయోజనంలేదు

"క్రిటిక్"

శాసనసభా: ప్రతిపక్షాల సత్యాగ్రహ సన్నాహం

ఆదివారం భూమిశిస్తు వ్యతిరేకిస్తూ, పిబ్రవరి నెలనుండి ఆంధ్రప్రదేశ్‌లో సత్యాగ్రహం జరుపుతామని ప్రతిపక్షాల ప్రకటన "జాగ్రత్త, పట్టు వెడుతుంది" అని ప్రభుత్వ పెచ్చరిక ప్రతిపక్ష చట్టం దేనివ తర్వాత రాజకీయ వ్యతిరేకంగా పోరాటం చట్ట వ్యతిరేక చర్య అవుతుందని కూడా ప్రభుత్వ ప్రకటనలో అర్థం ఇది అటు చి స్వతంత్రపార్టీ వారి ప్రకటనలో "అధిక పన్నుల చట్టం పాస్ చేయించడానికి కారణమైన కమ్యూనిస్టు పార్టీ ఇప్పుడు దానికి వ్యతిరేకంగా సత్యాగ్రహం పట్ట హాస్యాస్పదంగావుంది పన్నుల సెలక్టు కమిటీని సభ్యత్వపార్టీ బాయ్‌కాట్ చేసింది చర్చకే బహిష్కరించింది కమ్యూనిస్టుపార్టీ అన్నిటోను పాల్గొని ఇప్పుడీ నాటకం ఆడుతుంది" అని చెప్పారు

రేపరుణకు శాంతివ్వండి ప్రజాశాంతి కర్తలకు శాంతివ్వండి భూమిపై అధికారమున్న ఇక విధిచేతను విజయలేదని చేటి స్వతంత్రపార్టీ వాదం కమ్యూనిస్టు పార్టీ అలాకాదు పన్నులు అధికం చేయవలసినదే కాని తాము చెప్పినట్లు చెయ్యాలటుంది కాని ఇప్పుడొచ్చిన విషయం, అధికారం చైనా దురాక్రమణతో కమ్యూనిస్టుపార్టీ పరపతి దెబ్బతిన్నదని అధికారిగా పునరుద్ధరించుకోవాలి రెండవ సంగతేమిటంటే కమ్యూనిస్టు పార్టీలో రెండు ముఠాలమధ్య కుస్తీ జరుగుతుంది రష్యా-చైనా సంబంధాలు కమ్యూనిస్టులు పున్న అన్ని దేశాలకు ప్రాకుతుంది. కమ్యూనిజానికి విజయం కలిగితే మనకు తేలేదు ప్రజలేవరి, ప్రజలలో అసంతృప్తి పున్న తరుణం పరోక్ష పార్టీ దీనిని పుపయోగించుకుంటుంది ఒకపార్టీ చట్టం యిలాపోయిన తరవాత దానికి వ్యతిరేకమని అనుకుంటే ప్రయోజనంలేదు

చట్టం తప్పు అనుకున్న ప్రజలు ప్రత్యక్ష చర్యలకు దిగుతారు పాపుడు యీ విషయాలు బెదిరింపులతో పరిష్కారం కావు పరిణామం పెద్దదవుతాయి ప్రతిపక్ష పార్టీలు ప్రజా అసంతృప్తిని ప్రత్యక్ష చర్యగా మార్చి పాత బలాన్ని పెంచుకోచూడడం రాజకీయరంగంలో సామాన్యచర్య ప్రభుత్వపార్టీ అధికారం పుదలెమ్మని దక్కాయి పులకు దిగింది ప్రతిపక్ష కూటమిలోన్నది అయి కూర్చుంటుంది కాపున ప్రభుత్వ పక్షం నిజంగా అదిదేనివచ్చట్లాలు. శిష్టు పెద్దలు అనివార్యమని. లాభదాయకమైనవని నమ్మినట్టయితే ఆ విషయాలు ప్రజల ముందు ధైర్యంగా వివరించి చర్చించికూడా వాటి ప్రభుత్వ పక్షం ప్రతిపక్షం వాదములను తుంగ గా విన్న ప్రజలు యిలా ఇరుపక్షముల వాదనలను తమ జీవిత పర్యంతో పోల్చి చూచుకొని, సక్రమ మార్గంలో ఎవరు అప్పుడే ప్రజాస్వామ్యంలో సమస్యల పరిష్కారమునకు ఏ మార్గం అనుసరి చాలో ప్రజలకు తెలుస్తుంది ప్రజాస్వామ్య మార్గం అంటే అది అదివరలి కెదిగిపోలూ బూకారి పులకూ దిగితే కమ్యూనిస్టులు ఏరయితే కావాలనుకుంటున్నారో అది చేసి పెట్టడం

పనామా కాలువ వివాదంపై చర్చల వైఫల్యం

వాషింగ్టన్ జనవరి 30 (రాయిటర్) పనామా కాలువ వివాదంపై అమెరికా పనామా దేశాల మధ్య జరుగుతున్న చర్చలు భగ్నమైనట్లు అమెరికన్ రాజ్యాల మండలిలో పనామా ప్రతినిధి పిహార్ మెగ్యూల్ మొరెనో గత శుక్రవారం ప్రకటించారు

అమెరికన్ రాజ్యాల విదేశాంగ మంత్రుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని తాము కోరుతున్నట్లు ఆయన చెప్పారు

అమెరికా రాష్ట్రపతి (ప్రెస్లిడెంటు) లిండన్ బి. జాన్సన్, రిపబ్లికన్ పార్టీల నాయకులు మంగళవారంనాడు వైట్ హౌస్‌కు విలేకరులకు వివరించారు

వైట్ హౌస్‌లో ఒక గంటసేపు జరిగిన సమావేశంలో పనామా కాలువ సమస్య పరిష్కారం కూడా చర్చకు వచ్చినదని సెనెట్ లో రిపబ్లికన్ పార్టీ నాయకుడు ఎవరెట్ మర్కిన్ తెలిపారు

విశేష చర్చలకు పనామా

ఆరుద్ర "కూనలమ్మ పదాలు" గ్రంథావిష్కరణ

విజయవాడ జనవరి 30

జ్యోతి ప్రచురణాలయం వారి తొలి సమర్పణ "కూనలమ్మ పదాలు" అనే ఆరుద్ర రచనను ఇక్కడ రవీంద్ర కళోత్సవం నాడు శ్రీ శ్రీ ఆవిష్కరించారు ఈ సందర్భంలో పాల్గొనిన సభకు ప్రసిద్ధ రచయిత శ్రీ కొడవటిగంటి కుటుంబరావు అధ్యక్షత వహించారు

రచయితగా ఆరుద్ర ఘనవిజయాలను పాఠించారని శ్రీ శ్రీ ప్రసంగిస్తూ, గ్రంథాన్ని ముచ్చటగా ముద్రించినందు ప్రచురణ కర్తలను అభినందించారు

అధ్యక్షుడు శ్రీ కుటుంబరావు తమ ప్రసంగంలో, ప్రచురణ కర్తలు "జ్యోతి" మాస పత్రికను విజయవంతంగా నడుపుతూ ప్రచురణాలయం స్థాపించిందుకు వారి కృషిని ప్రశంసించారు.

రచయితగా ఆరుద్ర శక్తి సామర్థ్యాలను ప్రశంసిస్తూ శ్రీ దాశరథి మాట్లాడారు

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ డెప్యూటీ కమిషనర్ శ్రీ సోమంచి యజ్ఞన్న శాస్త్రి కూడా సభలో ప్రసంగించారు.

యాదగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు

భువనగిరి, జనవరి 30

యాదగిరి గుట్టపై వేంచేసివున్న శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి బ్రహ్మోత్సవాలు వచ్చేనెల 14 వ తేదీనుండి 24వ తేదీవరకు జరుగుతాయి 16 నుండి 19 వ తేదీవరకు వేదార్థయనం విద్వద్గోష్ఠి, కవిసమ్మేళనం, పారాయణాదులు 20 వ తేదీ నుండి 23 వ తేదీవరకు గానా కచేరీలు, నృత్య ప్రదర్శనలు, హరికథా కాలక్షేపములు జరుగగలవు.

"క్రిటిక్"

పూరుకుంటే పగుబాట్ల పాలవుతారు కాపున అంతా పోరాటస్థితిలో ఉంటే చక్కతప్పదు అలా ప్రతిపక్షాలు ప్రజలను పోరాటస్థాయి దింపడం నేటి రాజకీయ పరిణామాలకు సూచిస్తూంది

ఈసమస్య చక్కటి శాస్త్రీయచర్యను ప్రోత్సహిస్తూంది ప్రజాస్వామ్యంలో ప్రత్యక్షచర్య అవసరమా? అవసరాలు చట్టమై పోయినవన్నీ తిరగదోడడం చట్టవ్యతిరేకమా? అవే పశ్నలు ఉదయిస్తున్నాయి ప్రత్యక్ష చర్య అవసరమా కాదా అనేది నిర్ణయించాల్సింది ఎవరు? పోరాటాలు యిలా వెళ్లాయి ఎవరు? అనేది ఆలోచిస్తే మనకు తేలేది ప్రజలేనని, ప్రజలలో అసంతృప్తి పుంటే ప్రజలు పోరాటస్థాయి దింపడం నేటి రాజకీయ పరిణామాలకు సూచిస్తూంది

రాజమండ్రి పేపరుమిల్లు భవిష్యత్తు

ఇటీవల శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు ఉపన్యసిస్తూ ప్రభుత్వ యాజమాన్యాన్ని వదుస్తున్న రాజమండ్రిలోని ఆంధ్ర పేపరు మిలును ప్రయివేటు వ్యక్తులకు అప్పగించే యత్నాన్ని వ్యతిరేకిస్తున్న పారిశ్రామిక పరిరక్షణ అటు పరిశ్రమకు ప్రభుత్వ యాజమాన్యాన్నీ, కోరేవారా దరు పరూపాయల తక్కువ ధరకు అమ్ముడుపోయే గడ్డి పరకలవంటి వారని ఉద్ఘాటించారు అటి పరిశ్రమనివల ప్రజాస్వామ్యాన్ని పోషిస్తాయి. పరిశ్రమపై ప్రభుత్వ యాజమాన్యాన్నీ, కోరేవారా దరు పరూపాయల తక్కువ ధరకు అమ్ముడుపోయే గడ్డిపోచలా అనే సందేహం విజ్ఞులకు కలగక మానదు

పరిస్థితులు ఈ పేపరు మిల్లుకు వచ్చిన యదార్థ విషయములను ప్రజల ముందు పెట్టటం అవసరమని భావిస్తున్నాము

పేపరు మిల్లు చరిత్ర

1928 సం లో రాజమండ్రిలో "దక్షిణ కర్నాటక పేపరుమిల్సు" అను పేరుతో ఆరు లక్షల రూపాయల పెట్టుబడితో ఈమిలు ప్రయివేటు యాజమాన్యాన స్థాపించబడింది ఆరోజులో రోజుకు వాలుగు టన్నుల పేపరు తయారయేది పటుమని ఆరేళ్ళాక ముగియకు దాపే 1929 లో ఆకస్మికనిధివా భావ వల్ల మూత బడింది అతర్వాత తిరిగి 1938 లో కలకత్తాలోని దయారామ్ అండ్

మహమ్మద్ ఇస్మాయిల్ (ఎం. ఎల్. ఏ)

పన్ను వారి యాజమాన్యాన ఆంధ్రా పేపర్ మిల్సు లిమిటెడ్ అనే పేరుతో తిరిగి ప్రారంభించి పదిరోజులు పదిటన్నుల కాగితాన్ని ఉత్పత్తిచేస్తూ 1988 వరకు నడిచింది అతర్వాత ఆకస్మికంగా 1941 లో దివాళాలో పడి రద్దయింది 1942 సం లో బొంబాయి లో దిన గ్రైటాన్ ఆప్టే అండ్ కంపెనీ వారు ఈ మిల్లును తిరిగి ప్రారంభించి 1942-46 సంవత్సరాల మధ్య రోజుకు మూడు టన్నుల్లో నడిపించారు 1947 సెప్టెంబరులో ఈ మిల్లు మూతబడి మద్రాసు హైకోర్టు ఉత్తర్వుల ద్వారా లిక్విడేట్ అయింది

1948 సంలో ఉమ్మడి ప్రభుత్వం మద్రాసు కోర్టు వేలంలో 25 లక్షల రూపాయలకు పాడుకొన్నారు "అతి పరమూ ఈ మిల్లు తీవిత ఒడిగడకుల్లో పడిచింది" అని ప్రభుత్వ ప్రచురణలో చెప్పుకున్నది

ఈ పేపరుమిల్లు ప్రయివేటు వ్యక్తుల యాజమాన్యంలో నడవటం ఎంత అసాధ్యమైన విషయమో పై చరిత్ర ఋజువు చేస్తున్నది. ప్రభుత్వం కొన్న నాటినుంచి నేటివరకూ ఏవిధమైన ఒడిదుడుకులు లేకుండా ఈ పరిశ్రమ విజయవంతంగా నడుస్తున్నది 1960 సంలో సేకరణాలోచనకు తీ 2? 85 లు ఈ మిల్లువల్ల వచ్చిందంటే అర్థమేమిటి?

అంటే తిరిగి ఈ పరిశ్రమను ప్రయివేటు వంనలకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకుచూస్తున్నట్లు? ఏ విధమైన ఒడిదుడుకులూ లేకుండా ఈ మిల్లు నడవటం యిష్టం లేకనా? లేక ప్రభుత్వానికి లాభాపేక్ష లేకనా? ఆంధ్ర

పనామా కాలువ వివాదంపై చర్చల వైఫల్యం

వాషింగ్టన్ జనవరి 30 (రాయిటర్) పనామా కాలువ వివాదంపై అమెరికా పనామా దేశాల మధ్య జరుగుతున్న చర్చలు భగ్నమైనట్లు అమెరికన్ రాజ్యాల మండలిలో పనామా ప్రతినిధి పిహార్ మెగ్యూల్ మొరెనో గత శుక్రవారం ప్రకటించారు

అమెరికన్ రాజ్యాల విదేశాంగ మంత్రుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని తాము కోరుతున్నట్లు ఆయన చెప్పారు

అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు)లో డెమొక్రాటిక్, రిపబ్లికన్ పార్టీల నాయకులు మంగళవారంనాడు వైట్ హౌస్‌కు వివరించారు

వైట్ హౌస్‌లో ఒక గంటసేపు జరిగిన సమావేశంలో పనామా కాలువ సమస్య పరిష్కారం కూడా చర్చకు వచ్చినదని సెనెట్ లో రిపబ్లికన్ పార్టీ నాయకుడు ఎవరెట్ మర్కిన్ తెలిపారు

విశేష చర్చలకు పనామా

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ఎన్నికలు ప్రారంభం

ఖమ్మం, జనవరి 30 (పి టి ఐ)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు 32 మండలాల కమిటీలలో నేడు ప్రారంభమయ్యాయి

ఎకగ్రీవమైన పోయిన అభ్యర్థుల జాబితాలను సమర్పించిన తరువాత పోటీలు జరిగినవి ఇలా నాటర్నల్ రిఫరీ శ్రీ కె. కాంతయ్య పర్యవేక్షణ క్రింద ఎన్నికలు జరుగుచున్నవి.

బెంగుళూరులో స్వతంత్రపార్టీ మహాసభలు

(ఆంధ్రభూమి విలేకరి)

నెల్లూరు, జనవరి 30

స్వతంత్రపార్టీ సర్వ సభ్య సమావేశము సెంట్రల్ కౌన్సిలు కన్వెన్షన్ 5 బెంగుళూరులో ఈ నెల 30 31 ఫిబ్రవరి 1, 2, తేదీలలో జరుగనున్నది. నిటికి ఆచార్యరంగా అధ్యక్షత వహిస్తారు. స్వతంత్రపార్టీ నాయకుడు రాజాజీ పిటీ ప్రారంభోత్సవం చేస్తారు

శ్రీయుతులు కె. యం మున్షీ యం. ఆర్ మసాని, వంజాజీ పీహార్ రాజస్థాన్, గుజరాత్, ఒరిస్సా రాష్ట్రాల కాపవసభ స్వతంత్రపార్టీ నాయకులు పార్లమెంటులోని స్వతంత్రపార్టీ సభ్యులు హాజరవుతారు.

మహారాణి గాయత్రీదేవి సమావేశములలో పాల్గొని, బహిరంగ సమావేశమునకు అధ్యక్షత వహిస్తారు మైసూరు స్వతంత్రపార్టీ నాయకులు వి పి. మీనన్, జనరాజ్ హెడ్ దేవ్ శ్రీనివాసాచార్యులు ఆహ్వానసంఘంలో పనిచేస్తున్నారు

సైప్రస్‌కు నాటో బలాల రాకకు గ్రీస్ అంగీకారం

ఏథెన్స్ జనవరి 30 (ఎ ఎఫ్ పి)

అంతర్జాతీయ పోలీసు దళాన్ని సైప్రస్‌కు పంపాలనే ప్రతిపాదనను గ్రీస్ అంగీకరించిందని. గ్రీక్ ప్రధాన మంత్రి నిన్న యిక్కడ చెప్పారు

విదేశాల జోక్యం లేకుండా స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఇక మీద్వారాలను పరిరక్షించే విధంగా సైప్రస్‌పై ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవటానికి గ్రీక్ ప్రభుత్వం లండన్‌లో ఎక్కువ కృషి చేస్తోందని పత్రికా సమావేశంలో అయన చెప్పారు

సైప్రస్ సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి లండన్ సమావేశం తన కృషి కొనసాగిస్తూనే ఉన్నదని అయన అన్నారు.

జిన్నింగ్, ప్రెస్సింగ్ ఫ్యాక్టరీల కార్మికుల సమ్మె విరమణ

అమరావతి జనవరి 30 (పి.టి.ఐ)

గత 17 రోజులనుండి సమ్మె జరుపుతున్న ఒమన్ గోన్ జిన్నింగ్, ప్రెస్సింగ్ ఫ్యాక్టరీల కార్మికులు సమ్మె విరమించారు

రేపటినుండి తమ తమ విధులను నిర్వహించడానికి కార్మికులు అంగీకరించారు.

పనిచేస్తున్న ప్రతి కార్మికునికీ 50 రూపాయల వేతనాన్ని చెల్లించడానికి ఫ్యాక్టరీ యాజమాన్యం అంగీకరించారు

రిజిస్టరుచేసిన కార్మికుల వ్యక్తిగత కేసులకు సంబంధించి జిల్లా కలెక్టరు శ్రీ బి జి దేశ్‌ముఖ్ నిర్ణయాలకు కట్టుబడి ఉండటానికి కూడా ఫ్యాక్టరీ యాజమాన్యం అంగీకరించారు

ఒమన్ గోన్‌లో ఉన్న రెండు ఫ్యాక్టరీలు రేపటి నుండి తిరిగి పనిని ప్రారంభిస్తాయి

నగరంలో లఘుపరిశ్రమల శిక్షణ కేంద్రానికి ఫోర్డు నిధినుండి 9లక్షల డాలర్ల విరాళం

న్యూయార్క్, జనవరి 30 (రాయిటర్)

హైదరాబాద్‌లో లఘు పరిశ్రమల శిక్షణా కేంద్రానికి ఫోర్డుఫౌండేషన్ నేడు 9 48 000 డాలర్ల విరాళం ప్రకటించింది

కాంగోలో లియోపోల్ విల్లోని లోవేనియమ్ యూనివర్శిటికి 3,30 000 డాలర్ల మరికొన్ని విరాళాలనుకూడా ప్రకటించారు

లఘు పరిశ్రమల నిర్వహణలో ఆసియా దేశాలకు శిక్షణా సౌకర్యాలను కల్పించే నిమిత్తం టోక్యోలోని ఆసియా ఉత్పాదక సంస్థకు 3,20,000 డాలర్లు విరాళం ఇచ్చినట్టు ఫోర్డుఫౌండేషన్ ప్రతినిధి చెప్పారు

హాలీవుడ్ నటుడు అలెన్ లాడ్ మృతి

పాలం స్ప్రింగ్స్ కాలిఫోర్నియా జనవరి, 30 (ఎ ఎ)

చలన చిత్రనటుడు అలెన్ లాడ్ తన యింటిలో నిన్న మృతి చెందినట్టు పోలీసు అధికారులు తెలియచేసారు.

లాడ్ వయస్సు 50 సంవత్సరాలని స్వాభావిక కారణాల వల్లనే ఆయన మృతి చెందినట్టు కనపడుతున్నదని పోలీసు ప్రధానాధికారి అన్నారు లాడ్ మృతి చెందివున్నట్టు ఆయన బట్లర్ వెండాల్ ప్రైలర్ గుర్తించాడు

లాడ్ 1952 లో ప్రమాదవశాత్తు తనకు తానే తుపాకితో కాల్చుకొన్నాడు.

సంగీత విద్వాంసుడు శ్రీరావ్ జీమొరార్ మృతి

మారిస్ జనవరి 30 (పి టి ఐ)

సుప్రసిద్ధ సంగీత విద్వాంసుడు శ్రీ రావ్ జీమొరార్ పటేల్ నిన్న ఇక్కడికి పమీపంలోని వాసాన గ్రామంలో చనిపోయారు అయన వయసు 110 సంవత్సరాలు.

మెటుపల్లి తాలూకాలో సత్యాగ్రహానికి 150పేర్ల నమోదు

కొరుట్ల, జనవరి 30

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ప్రారంభం కానున్న సత్యాగ్రహం సందర్భంగా కరీంనగర్ జిల్లా మెటుపల్లి తాలూకాలో దాదాపు 15గ్రామాలలో సభలు సమావేశాలు జరిగినవి. ఇప్పటివరకు రైతు కార్యకర్తలు 150 మంది సత్యాగ్రహములో పాల్గొనుటకు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు ఇంకా పేర్లునమోదు చేయించుకుంటూ ఉన్నారు

సత్యాగ్రహము ప్రారంభమయ్యేవరికి సత్యాగ్రహుల సంఖ్య 200లకు మించగలదని తాలూకా కమ్యూనిస్టు కమిటి కార్యదర్శి శ్రీ వి. ప్రభాకర్ తెలియచేస్తున్నారు.

జపానులోని భారీ యంత్ర కర్మాగారంలో అగ్నిప్రమాదం

టోకియో జనవరి 30 (పి టి ఐ)

హాకియాలోని భారీయంత్ర నిర్మాణ కర్మాగారంలో నిన్న అగ్నిప్రమాదం సంభవించింది ఖరీదైన జనరేటర్ లెథేలు,

అమెరికా సహకారంతో ఇండియాలో 44 వేసవి శిబిరాలు

సెన్సు, టెక్నాలజీ శోధనలో నూతనపద్ధతులపై శిక్షణ

న్యూఢిల్లీ, జనవరి 30

ఇండియా, అమెరికా సంయుక్తంగా కలిసి వచ్చే వేసవిలో ఇండియాలో సాధారణ వేసవి సెలవుల్లో 44 శిబిరాలకు సుమారు 2100 మంది సైన్సు టీచర్లు, ప్రొఫెసర్లు, చరిత్ర పరిశోధకులు, యూనివర్సిటీ ప్రొఫెసర్ అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ వీరితో పాటు కొలంబియా యూనివర్సిటీ ఎడ్యుకేషనల్ అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ వీరితో పాటు కొలంబియా యూనివర్సిటీ ఎడ్యుకేషనల్ టెలివిజన్ ఇండియాలో అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ప్రతినిధి వెల్లడించింది.

సెన్సు గణిత సాంకేతిక శాస్త్రాలను బోధించే ఉపాధ్యాయులకు నేర్పే నిమిత్త ఈ వేసవిలో వివిధ ప్రాంతాలలో 44 వేసవి శిబిరాలను నిర్వహిస్తారు.

ఇందుకుగాను అమెరికా నేషనల్ సైన్స్ ఫౌండేషన్ సహకారంతో అమెరికన్ విద్యా వేత్తలను చిన్న అధ్యాపకులకు శిక్షణనివ్వటం అన్నదే ప్రధాన లక్ష్యం. ఇందుకు మీద ప్రొఫెసర్ ఇండియాలో ఇదే కార్యక్రమం ప్రారంభించి చేస్తారు. ఈ ఫౌండేషన్ వేసవి శిబిరాల విశ్వవిద్యాలయాలు ప్రధానాచార్యులు ఇంజనీరింగ్ విభాగం మేనేజ్ మెంట్ ముగ్గురు పాఠశాలలు

చాకో రాజీనామా కై కేరళ అసెంబ్లీ కాంగ్రెస్ సభ్యుని నిరాహార దీక్ష

కమ్యూనిస్టు ముస్లింలీగ్ పి.డి.ఎఫ్ పి సభ్యులవాకౌట్

త్రివేండ్రం జనవరి 30 (పి టి ఐ)

"ఆర్థిక" మంత్రి శ్రీ, పి టి చాకో మంత్రి వర్గ సభ్యుడుగా కొనసాగినందుకు నిరసనగా కేరళ శాసనసభ్యుడొకరు నిరాహార దీక్ష చేపట్టారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలర్పించే తీర్మానంపై ఓటింగ్‌లో పాల్గొనడానికి తప్పనిసరి పరిస్థితి ఏర్పడినదని పేర్కొంటూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి గోపాలన్ నేడు కేరళ అసెంబ్లీ సమావేశ మందిరంలో నిరాహార దీక్ష జరిపారు.

వాకౌట్ జరిపిన వెంటనే అసెంబ్లీ సభా మందిరంలోకి వెళ్ళే ద్వారాల వద్ద తన పేరు చదివి వినిపించి, తరువాత తన పేరు చదివి వినిపించి, తరువాత "అమరణాంత నిరాహారదీక్ష" ప్రారంభిస్తున్నట్టు శ్రీ గోపాలన్ విలేకరులకు చెప్పారు.

ఆ సమయంలో గాంధీజీ చిత్రపటం ముందు ఆయన కూర్చొని ఉన్నారు. శ్రీ చాకో రాజీనామా చేసేవరకు తాను నిరాహార దీక్ష కొనసాగిస్తానని శ్రీ గోపాలన్ విలేకరులకు చెప్పారు.

శ్రీ గోపాలన్ నిరాహారదీక్ష ప్రారంభించిన వెంటనే మ్యూజియం ముందు పి యస్ పి సభ్యులు, ఆయనవద్దకు వచ్చి తూతి వేటిస్తూ వాకౌట్ జరిపారు.

త్రిపుర ముఖ్యమంత్రితో కేంద్ర మంత్రులచర్చలు

కలకత్తా జనవరి 30 పి టి ఐ

ఇటీవల తూర్పు పాకిస్తాన్‌లోను పశ్చిమ బెంగాల్‌లోను సంభవించిన దుస్సంఘటనల ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితి నసీడి చేయటానికి ప్రస్తుత కలకత్తాలో పర్యటిస్తున్న ముగ్గురు కేంద్రమంత్రులు వ్యవహరించవలసిన తీరు పనులపై కొనసాగినట్టు చెప్పారు.

కేంద్రమంత్రులు శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ టి టి, కృష్ణమాచారి, శ్రీ ఎం సి భాగా ఇవ్వాళ త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ కాచి బ్రహ్మలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నిరసన వ్యక్తం చేసిన అల్పసంఖ్యాక వర్గాల, నిర్వాసితుల పరిస్థితి ఆయన కేంద్రమంత్రులకు వివరించారు.

పశ్చిమబెంగాల్ నుండి లక్షలమంది ప్రజలతో ఇదివరకే క్రిక్కిరిసిపోయిన త్రిపురలో అదనంగా పునరావాసులకు నివాస సౌకర్యాలు కల్పించటానికి ఎంతమేర అవకాశం వుందదని శ్రీ సింగ్ కేంద్ర మంత్రులకు చెప్పారు. ఇదివరకే త్రిపురలో నివశిస్తున్న పునరావాసుల జీవనోపాధి కల్పనకై ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమలను నెలకొల్పాలని కేంద్రప్రభుత్వం త్రిపుర ముఖ్యమంత్రి ఆయనసూచించారు.

పాధ్యమైన త్వరలో ఢిల్లీలో కలుసుకొని, త్రిపురలో పరిశ్రమలను నెలకొల్పటానికి గల అవకాశములను గురించి తమతో చర్చించాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి చెప్పినట్లు తెలుస్తోంది.

కేంద్రమంత్రులు, డాక్టర్ (శ్రీమతి) మైత్రేయి బోసితో కూడా చర్చలు జరిపారు. ఉభయ మత వర్గాలకు చెందిన కార్మికులు నివశించే పట్టణ ప్రాంతాలలో పరిస్థితి సాధారణ స్థితికి వచ్చినట్టు ఆయన అన్నారు.

జాయింట్ సెక్రటరీ ఉగాండా, కెన్యాలలో ఇటీవల జరిగిన సంఘటనలను ప్రస్తావిస్తూ ఈ దేశాలలో రాజకీయ సుస్థిరతకు దారి ఏర్పడేటంతవరకు వ్యవసాయ సమితి విజయవంతగా పనిచేయజాలదని ఆయన అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో కొత్తగా స్వాతంత్ర్యం పొందుతున్న దేశాలపై ముఖ్యంగా ఫిజీ పై సమితి జరుపుతున్న పరిశీలనపై ఆధారపడి ఉన్నదని శ్రీ పాటిల్ అన్నారు.

శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ వివాహం

విజయవాడ జనవరి 30

హోమ్ సెక్రటరీగా ఆంధ్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న శ్రీ ముళ్ళపూడి వెంకటరమణకు శ్రీ వి దూరి నిత్యానందరాయణ కుమారి చి॥ సౌ॥ శ్రీ దేవికి ఈ నెల 26 తేదీన క్లబ్ లో జరుగొనుటలో వివాహ మహోత్సవం జరిగింది.

పాహిత్య తాన చిత్ర రంగాలకు చెందిన ప్రముఖులు పలువురు, బంధువులు మిత్రులు వివాహానికి హాజరై, వధూవరులను ఆశీర్వదించారు.

మధ్యనిషేధ చట్టం కింద జరిమానాలు

పొన్నూరు జనవరి 30

మద్య నిషేధ చట్టం ఉల్లంఘనకు గత నెలలో 91 మంది నుండి జరిమానాల రూపంలో రు 5271-56 వసూలు చేయబడినవి 1963 సంవత్సరానికి రు 24 400/ రూపాయలు జరిమానాలు క్రింద పొన్నూరు ప్రొహిబిషన్ స్టేషన్ అధికార పరిధి లో కేసులు పెట్టినవి

ప్రొహిబిషన్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. రామకోటేశ్వరరావు విలేకరులతో పొన్నూరు నిడుబ్రోలు పరిసర 16 గ్రామాల్లో దాడులు జరిపి, గంజాయి సారాయి, ఊటలు పేటుకొని వారిపై కేసులు పెట్టారు.

జీవిత బీమా సంస్థ వ్యాపారం పెరుగుదల

బొంబాయి జనవరి 29 (పి టి ఐ)

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 1963 సంవత్సరం మార్చి ఆఖరునాటికి 15 మాసాలలో 150 కోట్లు ప్రీమియం లాభం సంపాదించింది. 1961 సంవత్సరం కార్పొరేషన్ సంపాదించిన ప్రీమియం 112 కోట్లు మాత్రమే. 1962 లో కేవలం గత సంవత్సరం (17 నెలలు) ప్రీమియం కింద 135 కోట్లు వార్షిక నివేదిక సంబంధించి తెలుస్తున్నది.

కాకినాడ మునిసిపల్ చైర్మన్‌పై 22మంది కౌన్సిలర్ల ఫిర్యాదు

కలెక్టరుకు మెమొరాండం సమర్పణ

(ఆంధ్రభూమి విలేకరి)

కాకినాడ, జనవరి 30

కాకినాడ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ యస్ అప్పారావు మునిసిపాలిటీ చట్టం నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపిస్తూ, 22మంది కౌన్సిలర్లు గత బుధవారం నాడు జిల్లా కలెక్టరుకు మెమొరాండం సమర్పించారు.

ఈ నెల 21వ తేదీ జరిగిన కౌన్సిల్ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ బదిలీ స్థానాలకు సంఘ రద్దుకు సంబంధించిన రెండు తీర్మానాలను పేర్కొన్న ఆరోపణలు స్పష్టంగా లేవన్న కారణంతో ఆ తీర్మానాలకు చైర్మన్ అనుమతి ఇవ్వలేదని మెమొరాండంలో పేర్కొన్నారు.

కౌన్సిల్ సమావేశాన్ని చైర్మన్ వాయిదా వేసిన అనంతరం కౌన్సిలర్లలో అధికార పక్షానికి సమావేశం జరిపి తమోదించిన ఆ రెండు తీర్మానాలు కౌన్సిల్ తమోదించినట్టు రికార్డు చేయాలని కూడా మెమొరాండం కోరుతున్నది. చైర్మన్, కౌన్సిల్‌ను అప్రతిష్ఠపాలు చేసారని పేర్కొంటూ, మునిసిపాలిటీ పరిపాలన నిర్వహణకు గాను చైర్మన్‌ను పదవినుండి తొలగించవలసినదిగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని మెమొరాండంలో కలెక్టర్‌ను కోరారు.

శ్రీ యత్నులు తల్లా వరప్రసాదరావు సి హెచ్ రావు కొత్తపల్లి నిత్యనారాయణరావు బి డి అప్పారావు ఇతరులు కలెక్టర్‌ను కలసికొని మెమొరాండం సమర్పించారు.

రాష్ట్రంలో రిపబ్లిక్ దినోత్సవాలు

పొన్నూరు

పొన్నూరు మున్సిపల్ పాఠశాలలు శ్రీ అలపాటి సత్యనారాయణ రిపబ్లిక్ దినోత్సవమును పురస్కరించుకొని, ఉదయం విద్యార్థులకు పండ్లు పంచారు. పాఠశాలకు పండ్ల వితరణ చేసిన వారికి తమను ప్రకటించారు.

పొన్నూరు కళాశాల అసోసియేషన్ లో, శ్రీ కాపవరాపు రామచంద్రమూర్తి సమక్షంలో కళాశాలలో, రిపబ్లిక్ దినోత్సవములు జరుపబడినవి. శ్రీ కొత్త మాస్టర్ పట్టాభి రావు, శ్రీ ప్రభాకర్ శ్రీ కృష్ణమోహన్ పతాకావిష్కరణ జరిపారు. రిపబ్లిక్ దినోత్సవ సభ జరిపారు.

మల్కాపురం

మల్కాపురము మునిసిపల్ కేంద్ర పాఠశాలలో ధ్వజారోహణ రిపబ్లిక్ దినోత్సవము గ్రామప్రజలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనగా అతి వైభవముగా జరుపుకున్నారు. విద్యార్థులు జాతీయ గీతములు పాడుతూ పతాకావిష్కరణ జరిపారు. కేంద్ర పాఠశాల భవనముపై జాతీయ పతాకములు ఎగురవేశారు.

విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టినవి. పాఠశాల సమావేశము పంచాయతీ అధ్యక్షులు శ్రీ అనంతరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

నిడుబ్రోలు

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ సెకండరీ స్కూలు హెడ్ మాస్టరు శ్రీ వాడేవు సత్యనారాయణ జాతీయ పతాకావిష్కరణ చేయడంతో రిపబ్లిక్ దినోత్సవాలు ప్రారంభమైనవి. పిల్లలు బాలురు డగనే పాఠశాల విద్యార్థులు, విద్యార్థులు ఈ ఉత్సవాలలో ఉత్సాహంతో పాల్గొన్నారు.

శ్రీ సత్యనారాయణ రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యమును గురించి పిల్లలకు వివరించి చివరిలో యస్ పి, ఎస్ సి కి చెందిన దళాలు, కవాతుచేస్తూ పట్టణ వీధులగుండా మార్చింగ్ చేశారు.

మచ్చబొల్లారం

మచ్చబొల్లారంలో కేంద్ర పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవము చాలా వైభవముగా జరుపబడెను, గ్రామ పంచాయతీ సభ్యులు శ్రీ పరుచూరి సీతారాములు పతాకావిష్కరణము చేసారి తరువాత విద్యార్థులకు గ్రామపంచాయతీ అధ్యక్షుడు గుడి బాలకృష్ణ రెడ్డి వస్త్రములను పంచిపెట్టారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ జయరాములు వందనసమర్పణముతో కార్యక్రమము ముగిసినది.

దేవరకొండ

నిర్వంధ ప్రాథమికపాఠశాలలో పరిసరాలవాడలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ మహ్మద్ షమీర్ ఖాన్ జాతీయ పతాకమును ఎగురవేశారు శ్రీ మహ్మద్ పతేమాన్ ఉపన్యసించారు శ్రీ సయ్యద్ హుసేన్ విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు.

గుంటూరు ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్

రిపబ్లిక్ దినోత్సవ సందర్భముగా ఉదయం 6 గంటలకు శ్రీ గుడివాడ గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన క్లబ్ ఆవరణలో సమావేశ ఏర్పాటు చేశారు త్రివర్ణ పతాకమును ఎగురవేసినతరువాత కొందరు సభ్యులు ఉపన్యసించారు శ్రీ మూసా వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేసారు.

హుస్నాబాద్

హుస్నాబాద్ గ్రామంలో రిపబ్లిక్ దినోత్సవం అతివైభవంగా జరిగింది. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బి లక్ష్మీకాంతరావు త్రివర్ణ పతాకమును ఎగురవేశారు

మహిళామండలిలో బుట్టల పరిశ్రమను వారుత పూరు పరిసర పాఠశాలల పాఠశాలలు పరిశీలించారు. హైస్కూలు ఆటల పోటీలలో గెలిచినవారికి బహుమతులు పంచిపెట్టారు

జోగిపేట

ఈ గ్రామములో రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున శ్రీ వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యములో పతాకావిష్కరణ జరిగినది. సాయంత్రము 7 30 లకు గ్రామాలయం నందుమున స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శ్రీ ఇజ్రాయిల్ అధ్యక్షతన "సాహిత్య సాంఘిక విజ్ఞానము" అనుశీర్షికపై గోష్ఠి జరిగినది. ఇందులో శ్రీ పి తిరుపతి కృష్ణమాచారి శ్రీ రాగటి సుబ్బారావు ప్రభృతులు అహ్వానితులుగా పాల్గొన్నారు. శ్రీ మూసా నిక్ గారు శ్రీ కర్మ. శ్రీ వెంకటరామలు ఉపన్యసించారు అహ్వానితులెల్లరకు గ్రామాలయ కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ గీతముతో సభ ముగిసినది

రఘునాథపల్లి

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో స్థానిక పాఠశాలయందు ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకమును ఎగురవేశారు పంచాయతీ సమితి భవనముపై పంచాయతీ అధ్యక్షులు జాతీయ పతాకమును ఆవిష్కరించారు బహిరంగ సభలో పురస్కారములు ఉపన్యసించారు ఆటల పోటీలలో గెలిచిన బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టారు.

ముక్త్యాల్

ఉదయం 7 గంటలకు ఉన్నత పాఠశాలను విద్యార్థుల ప్రభాత భేరి సాగినది 8-30 గంటలకు మహాత్మాగాంధీ విగ్రహము వద్ద పతాకారోహణము శ్రీ పోతిన మల్లయ్య జరిపారు ఉన్నత పాఠశాలవద్ద ప్రధానోపాధ్యాయుడు పతాకావిష్కరణ జరిపారు 9 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయముపద్ద పంచాయతీ అధ్యక్షుడు శ్రీ జి సర్వయ్య పతాకారోహణము జరిపారు. గ్రామీణ స్వచ్ఛంద సేవాదళము వారు కవాతు ప్రదర్శనము చేసారు పురప్రముఖులెలరు పాల్గొన్నారు కాలబాలికలకు 9-15 గంటలకు గ్రామపంచాయతీవారు మిఠాయిలు పంచారు 10 గంటలకు కైకలూరు ఘనభవనము దు బహిరంగ సభ జరిగింది.

పాఠశాలలో విద్యావిషయిక ప్రదర్శనము ఏర్పరుచుటలెను శ్రీ జి సర్వయ్య ప్రదర్శనములకు ప్రారంభోత్సవ చేశారు పంచాయతీ అధ్యక్షులు ఆటలపోటీలు జరిగాయి పాఠశాల విద్యార్థులు స్థానిక యువజన క్లబ్ సభ్యులు, కాత్రి పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయబడినవి

రాత్రి 8.00గంటలకు శ్రీ వార్ల గంగాధర్ అధ్యక్షతన బహుమతి ప్రదానోత్సవం జరిగింది పేద విద్యార్థులకు, పేద పురజనులకు గ్రామపంచాయతీ వారు పుస్తకములను పంచిపెట్టారు పిదప సాంస్కృతిక కార్యక్రమములు జరిగాయి

జడ్చర్ల

